


శుక్రవారం | 3 | జులై | 2026 ◆ పేజీలు : 5

# చెరువు సుందరీకరణకు రూ.2.50 కోట్లు ఎమ్మెల్యే రాగమయి

- పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, జూలై 2 (ప్రజాజ్యోతి)** పట్టణ శివారు గల వేశ్య కాంతల చెరువు సుందరీకరణకు సత్తుపల్లి శాసనసభ్యురాలు రూ..2.50 లక్షల రూపాయలను వెచ్చించి, గురువారం పనులను ప్రారంభించేందుకు

మిగతా 2 లో...



# ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- ఇతర పంటల కంటే రైతులకు పామాయిలు పంట ఆదాయం ఎక్కువ
- చిన్న, సన్నకారు రైతులకు అన్ని విధాలా అండగా ప్రభుత్వం
- ఏన్కూర్ మండలంలో అయిల్ పామ్ తోటలను సందర్శించి, సాగు ప్రక్రియ విధానం పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఏన్కూరు ప్రజాజ్యోతి** వ్యవసాయంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు అధిక ఆదాయం అందించే ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని, ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలికంగా లాభదాయకమైన పంటగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు.గురువారం ఏన్కూర్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ గార్లఒడ్డు గ్రామానికి చెందిన రైతు కాటా హరినాథ్ బాబు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటను సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలో తిరుగుతూ ఆయిల్ పామ్ మొక్కల పెరుగుదల, బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్), అంతర పంటల సాగు, మొక్కల సంరక్షణ, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.రైతుతో మాట్లాడిన కలెక్టర్ పంట సాగు విధానం, పెట్టుబడి వ్యయం, ప్రభుత్వ సబ్సిడీలు, దిగుబడి, మార్కెటింగ్, రైతులకు లభిస్తున్న ధరలు, అంతర పంటల ద్వారా వస్తున్న

మిగతా 2 లో...

# ప్రజలను మోసగిస్తే సహించేది లేదు



- కల్లూరు ఏ.సి.పి వసుంధర
- నకిలీ పోలీసుల గుట్టు రట్టు చేసిన ఎ.సి.పి
- రూ.17.60 లక్షలన గదు,2 ఇన్నోవా కార్లు,1 ఎర్టిగా కారు
- టూ వీలర్1,16సెల్ ఫోన్లు స్వాధీనం
- 12 మంది అరెస్ట్ రిమాండ్ కు తరలింపు,ఇద్దరి వ్యక్తులు పరారు

**సత్తుపల్లి జూలై 02 (ప్రజాజ్యోతి)** నకిలీ పోలీసుల గుట్టు రట్టు చేసినట్లు కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్, గురువారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత నెల 25 వ తేదీ డెకాయిటీ నేరంలో మోసపోయిన కడప జిల్లా పొద్దుటూరు గ్రామానికి చెందిన కుర్రా గంగాధర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పట్టణ సిఐ తుమ్మలపల్లి శ్రీహరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా,ఈ కేసులో 14. మంది ముద్దాయిలు ఉండగా 12.మందిని అరెస్టు చేసి రిమాండ్ కు

మిగతా 2 లో...

# ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచాలి

- బోనకల్ ఎంఆర్సి నందు ఉపాధ్యాయులకు రివ్యూ మీటింగ్ ఏర్పాటు
- హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం

2 లో...



## ఉద్యోగాలు, పంచాయితీల పేరుతో మోసాలు

# బిల్డప్ బాబులతో జర భద్రం!

ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అమాయకులకు భారీగా టోకరా. పంచాయతీల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ముఠాలు.ఉన్నోడు, లేనోడు అనే తేడా లేకుండా అందరినీ నిలువునా ముంచుతున్న వైనం.

5 లో...



## చెరువు సుందరీకరణకు రూ.2.50 కోట్లు



(మొదటి పేజీ తరువాయి...)

పూజలు నిర్వహించినారు. పూజల అనంతరం సుందరీ కరుణకు పనులు మొదలుపెట్టి,తొందరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువును స్టోన్ పిచ్చింగ్, ఇరువైపులా స్టీల్ రైలింగ్, జంగిల్ క్లియరింగ్, కట్టమీద నడవడానికి మరమ్మత్తులు, బతుకమ్మ ఘాట్,వంటి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యాటక ప్రాంతంగా చెరువును తీర్చిదిద్దుతామని, దీని ద్వారా నీటి పరిమాణం పెరుగుతుందని, ఈ నీటిని రైతులకు వ్యవసాయ పంటగా ఉపయోగించు కోవచ్చు అని, పట్టణ వాసులకు వాకింగ్ లాంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు తోట సుజలా రాణి, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు బొంతు వేణు,విరివాడ నాగభూషణం,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ప్రజలను మోసగిస్తే సహించేది లేదు...



(మొదటి పేజీ తరువాయి...)

తరలించినట్లు, మరో ఇద్దరు ముద్దాయిలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కేసు పూర్వపరాలు పరిశీలించగా ఏలూరు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన ఈద చంటి బాబు,తో మరో 13.మంది కలిసి అమాయకులను మోసం చేసి,అక్రమ మార్గంలో డబ్బు సంపాదించాలని సిమ్ము లను తీసుకొని ఆ సిమ్ము ద్వారా పలు నెంబర్ల కు ఫోన్లు చేసి ఎవరైనా అమాయకులు దొరికితే పలు పేర్లతో వారిని పరిచయం చేసుకొని,నేను రియల్ ఎస్టేట్ వ్యాపారిని నా అకౌంట్ లో 2 కోట్లు రూపాయలు బ్లాక్ మనీ ఉంది. నాకు ఇన్ కం టాక్స్ సమస్యలు ఉన్నాయి. వాటి బ్లాక్ మనీ ని వైట్ మనీ గా మార్చాలి అనుకుంటున్నాను. మీరు ఎవరైనా నాకు డబ్బులు ఇస్తే అందుకు బదులుగా మీకు ఒకటికి నాలుగు రెట్లు డబ్బులు నగదు రూపంలో గానీ,ఎకౌంటు ద్వారా కానీ నగదు ఇస్తానని నమ్మబలికి చెప్పిన చోటకి రప్పించుకుని మీరు రూ.. 10.లక్షల రూపాయల నగదు ఇస్తే, మీ ఎకౌంటు కు రూ..40. లక్షల రూపాయలు అకౌంట్ ట్రాన్స్ఫర్ చేస్తానని చెప్పి,ఆయన మనిషిని వారి వద్దకు పంపి నగదు మార్పిడి సమయంలో డమ్మీ చిల్డ్రన్ కరెన్సీ నోట్లు ఉన్న బ్యాగును ఇచ్చి వారి వద్దకు పంపి,వారు ఇచ్చిన నగదు ను లెక్కిస్తున్న సమయంలో కారు లో ఒరిజినల్, నకిలీ పోలీసులు రూపంలో వారి వద్దకు వెళ్లి దొంగల నోట్లు వ్యాపారం చేస్తున్నారని మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అని చెప్పి,వారికి అనుమానం రాకుండా డబ్బు లాక్కొని వచ్చేలా ముందే పథకం వేసుకొని ఒక కుట్ర పన్ని డెకాయిట్ లుగా ఏర్పడి పలు నేరాలకు పాల్పడినట్లు. ఈ కేసులో సత్తుపల్లి మండలం బి గంగారం 15.బెటాలియన్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ముల్లగిరి వర్ధన్, ఆర్ ఎస్ ఐ బైరా కేశవరావు లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్ట్ 12 మంది నేరస్తులు వద్ద నుంచి రూ.17.లక్షల 60.వేలు నగదు.2 ఇన్నోవా కార్లు.1 ఎర్టిగా కార్,సత్తుపల్లి కోర్టులో హాజరపరిచి రిమాండ్ కు తరలించినట్లు, పరారీలో ఉన్న ఇద్దరిని త్వరలోనే పట్టుకుంటామని కేసు పూర్తిస్థాయి దర్యాప్తు చేపడతామని ఆమె తెలిపారు. ఈ కేసులో కీలకంగా చ్యాగ చక్యంగా వ్యవహరించిన పలువురు పోలీస్ సిబ్బందికి రివార్డు లను అందజేశారు. అత్యంత పార్లదర్శకంగా కేసు త్వరగా పరిష్కారానికి కృషిచేసిన పోలీస్ సిబ్బందిని అభినందించారు.ప్రజలు ఫేక్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అదనపు ఆదాయం వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల అనుభవాలు ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంటకు ప్రారంభ దశలో ప్రభుత్వం మొక్కలు, డ్రిప్ సబ్సిడీ రూపంలో సహకారం అందిస్తోందని, పంట దిగుబడి వచ్చిన తర్వాత రైతులకు స్థిరమైన, దీర్ఘకాలిక ఆదాయం లభిస్తుందని తెలిపారు. ఇతర సంప్రదాయ పంటలతో పోలిస్తే సాగు ఖర్చులు తక్కువగా ఉండటంతో పాటు లాభాలు అధికంగా ఉంటాయని చెప్పారు. ఆయిల్ పామ్ పంటపై ఆకాల వర్షాలు, రాళ్ల వానలు, చీడపీడల ప్రభావం తక్కువగా ఉంటుందని, కోతులు, అడవి పందుల వంటి జంతువుల వల్ల కూడా పెద్దగా నష్టం ఉండదని వివరించారు. మందుల వినియోగం, నిర్వహణ వ్యయం కూడా ఇతర పంటలతో పోలిస్తే తక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. మూడు



సంవత్సరాల క్రితం ఆయిల్ పామ్ సాగు ప్రారంభించిన రైతులకు ప్రస్తుతం దిగుబడి ప్రారంభమైందని, వారి విజయాన్ని చూసి ఇతర రైతులు కూడా ఈ పంట సాగు వైపు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వరి,పత్తి, మొక్కజొన్న వంటి సంప్రదాయ పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేపడితే రైతులకు స్థిరమైన ఆదాయ వనరు ఏర్పడుతుందని తెలిపారు. నాల్గవ సంవత్సరం నుంచి ప్రతి ఎకరాకు అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. తొలి నాలుగేళ్లలో అంతర పంటలు సాగు చేసుకుని అదనపు ఆదాయం కూడా పొందవచ్చని సూచించారు.తెలంగాణ రాష్ట్రం ఆయిల్ పామ్ సాగు విస్తరణ లో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన మొక్కలను తక్కువ ధరకు అందజేస్తోందని తెలిపారు. ఉద్యానవన, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను పాటిస్తూ ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని రైతులకు సూచించారు .ఈ ఏడాది సూపర్ ఎల్ నినో ప్రభావంతో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో అధిక ఆదాయం అందించే పంటల వైపు రైతులు మొగ్గు చూపాలని కోరారు.జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని,కొణిజెర్ల మండలంలో ఏర్పాటు చేసిన కొత్త ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మరింత మెరుగుపడ్డాయని తెలిపారు.ప్రస్తుతం టన్ను ధర సుమారు రూ.23 వేల వరకు ఉండటంతో రైతులకు మంచి ఆదాయం లభించే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.చిన్న,సన్నకారు రైతులు, మహిళా రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. మొక్కలు నాటడం, డ్రిప్ ఏర్పాటు, సాంకేతిక సూచనలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అన్ని అంశాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖల ద్వారా అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచాలి



**బోనకల్, జూలై 2(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతాన్ని ఎక్కువగా పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం అన్నారు. గురువారం బోనకల్ ఎం ఆర్ సి నందు మండలం లోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు రివ్యూ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఇఓ సదానందం మాట్లాడుతూ... ఎన్రోల్మెంట్, విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలని, తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తల్లిదండ్రులకు తెలియజేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చేందుకు శ్రద్ధ చూపాలని, పాఠశాలల్లో పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని, పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెంచాలని, ప్రభుత్వం అందించే సౌకర్యాలను విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలని రివ్యూ మీటింగ్లో ఉపాధ్యాయులకు సూచించారు. ఇంకా మరికొన్ని విషయాలపై ఉపాధ్యాయులకు సూచనలు జారీ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి సదానందం కు ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, సి హెచ్ ఎం ఎస్ గోపీచంద్, ముంతాజ్ బేగం, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఎస్ జె కె ఎమ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు



**ఎర్రుపాలెం ప్రజాజ్యోతి** తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం ఆలయ సన్నిధిలో గురువారం నాడు నిర్వహించిన ధ్వజ ఆరోహణ కార్యక్రమము మరియు మహా అన్న వితరణ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ పి ఓ భూక్య గోపి నాయక్ ఆధ్వర్యంలో కళాశాలకు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు స్వామివారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన మహా అన్నదానం కార్యక్రమంలో సేవను అందించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కళాశాల యాజమాన్యాన్ని మరియు విద్యార్థులను గ్రామ సర్పంచ్ తుళ్లూరు నిర్మల కుమారి వకుల మత స్టేడియం నిర్మాణదాత తుళ్లూరు కోటేశ్వర రావు అభినందించారు ఇలాంటి కార్యక్రమంలో విద్యార్థులను భాగస్వామ్యం చేయటం చాలా ఆనందకరమైన విషయమని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వారు కోరినారు

## ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వనమహోత్సవం

- **హాజరుకానున్న కలెక్టర్**

**సత్తుపల్లి జూలై02(ప్రజా జ్యోతి)** నేడు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో,ఘనంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గురువారం తెలిపినారు. భారీ స్థాయిలో వనమహోత్సవం ఉంటుందని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు వన మహోత్సవం పై ఉదయం 09:30 ర్యాలీ, జేవియర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేస్తున్నామని, ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా జిల్లా డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి,గెడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ఎన్.ఎస్.యు..ఐ యూత్ కాంగ్రెస్ నాయకులు హాజరవుతున్నారని, వన మహోత్సవం అందరికీ కావాలి కాబట్టి,ప్రతి ఒక్కరు హాజరై,ఒక్క మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడతారని, అలాగే వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆశ వచ్చింది సంస్థ పేరున టీ షర్టులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు,కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

# 4 ఎకరాల వరకు ఉన్న రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

- జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య
- 2.98 లక్షల మంది రైతులకు రైతు భరోసా జమ
- నియోజకవర్గాల వారీగా రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసిన ప్రభుత్వం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వానాకాలం–2026 సీజన్‌కు సంబంధించి 4 ఎకరాల వరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ఆర్థిక సహాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 2,98,513 మంది రైతులకు 255.75 కోట్లు రైతు భరోసా నిధులు జమ చేసినట్లు తెలుపుతూ, నియోజకవర్గాల వారీగా రైతు భరోసా జమ వివరాలు వెల్లడించారు. ఖమ్మం నియోజకవర్గంలో 16,197 మంది రైతులకు రూ.14.69 కోట్లు, పాలేరు నియోజక వర్గంలో 71,029 మంది రైతులకు రూ.58.08 కోట్లు, సత్తుపల్లి నియోజక వర్గంలో 74,682 మంది రైతులకు రూ.62.19 కోట్లు, మధిర నియోజకవర్గంలో 78,832 మంది రైతులకు రూ.66.28 కోట్లు, వైరా నియోజకవర్గంలో 56,673 మంది రైతులకు రూ.53.78 కోట్లు, ఇల్లందు నియోజక వర్గంలోని కామేపల్లి మండలంలోని 1,100 మంది రైతులకు రూ.73 లక్షలు జమ చేసినట్లు పేర్కొన్నారు.రైతు భరోసా పథకం ద్వారా సాగు ప్రారంభ దశలో రైతులకు అవసరమైన పెట్టుబడి సకాలంలో అందడంతో వ్యవసాయ పనులు వేగవంతంగా చేపట్టేందుకు ఈ ఆర్థిక సహాయం దోహదపడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతాలను పరిశీలించి ప్రభుత్వం జమ చేసిన రైతు భరోసా మొత్తాన్ని నిర్ధారించుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి రైతుకు ఈ పథకం ప్రయోజనం అందేలా వ్యవసాయ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటోందని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నాగరాజు



**నేలకొండపల్లి, జూలై 2 ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల కేంద్రంలో రావిగూడెం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు సుంతరమోని నాగార్జున–సరళాదేవి కుమార్తె వివాహ వేడుకలలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జర్రిపోతుల అంజని,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, నేలకొండపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గొలుసు పవన్,పాలేరు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ సోమనబోయిన సాయి నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్ నాయక్,గ్రామ పెద్దలు గొలుసు రామయ్య, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి

- ఎమ్మెల్సీ రవీందర్రావు నివాళులు



**నేలకొండపల్లి, జులై 2 ప్రజా జ్యోతి :** మండలం లోని చెన్నారం లో కమదన కిషన్ రావు (56) అనే వ్యక్తి గురువారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు.మృతుడు కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతదేహం ను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట తిరుమలాపురం సర్పంచ్ కమదన ప్రవీణ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ను కలిసిన నాయకులు



**నేలకొండపల్లి, జూలై 2 ప్రజా జ్యోతి :** నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీనివాసరెడ్డిని గురువారం వివిధ పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక పోలీసేస్టేషన్ లో ఆయన ను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు...మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఆయన ను కలిసిన వారిలో రాజ్యంగ పరిరక్షణ కమిటి వేదిక ప్రతినిధులు షేక్ సత్తార్, సైదా, షేక్ ఖాసింసాహెబ్, షేక్ ఇమామ్, బలీడ్, బాజాపాషా. పెంటు సాహెబ్. ఇస్మాయిల్ ఉన్నారు. అదే విధంగా కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధులు కొమ్మూరి నరేష్, కైలాసపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం లో ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియ



**చింతకాని జులై 02ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలోని ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో,అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున సూచించారు.ఈ సందర్భంగా జగన్నాధపురం గ్రామంలో బీఎల్ఏ లతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించారు.ముఖ్యంగా ఓటర్ల పేర్లు తొలగించబడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో జగన్నాధపురం గ్రామంలోని పలువురు నివాసాలకు వెళ్లి ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ )కు సంబంధించిన ఫారాన్ని అందజేసి, ఓటు హక్కు పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ బీఎల్ఓ చామర్తి కృష్ణమాచారి,కాంగ్రెస్ నాయకులు తాళ్ళూరి రమేష్, కాశీమల శ్రీను,కాంగ్రెస్ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శివ సాయి సీడ్స్ కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సర్పంచ్



**చింతకాని జులై 02ప్రజా జ్యోతి :** మండలంలోని తిరుమలాపురం గ్రామంలో శివ సాయి సీడ్స్ కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ప్రారంభించారు. అనంతరం కేంద్రంలో అందుబాటులో ఉన్న బీపీటీ–5204 వరి విత్తనాలను కొనుగోలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రకాల వ్యవసాయ విత్తనాలు, ప్రభుత్వం సబ్సిడీపై అందించే విత్తనాలు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు.ప్రస్తుతం బీపీటీ–5204 రకం వరి విత్తనాలు 30 కిలోలు, 25 కిలోల సంచుల్లో, జీనెక్స్ అయాన్–2025 రకం వరి విత్తనాలు 10 కిలోల సంచుల్లో లభిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం గుర్తించిన ఈ విత్తనాలతో సాగు చేసిన రైతులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వరి కొనుగోలుపై క్వింటాల్‌కు రూ.500 బోనస్ లభిస్తుందని తెలిపారు.అలాగే పత్తి పంటలో కలుపు నివారణ కోసం అడామా (ఎడిఎఎమ్ఎ) కంపెనీ అజిల్ (ఎజిఐఎల్), గోద్రెజ్ (జిఓడిఆర్ఈజె) కంపెనీ హిట్‌వీడ్ (హెచ్ఐటిడబ్ల్యూఈఈడి )కలుపు నివారణ మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.అదేవిధంగా అన్ని రకాల పంటలకు అవసరమైన నాణ్యమైన పురుగుమందులు, కలుపు నివారణ మందులు, వ్యవసాయ ఉత్పత్తులు శివ సాయి సీడ్స్‌లో లభిస్తున్నాయని పేర్కొన్నారు.శివ సాయి సీడ్స్ నిర్వాహకుడు వీరభద్రం మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, కలుపు నివారణ మందులు సరసమైన ధరలకు అందిస్తున్నామని, అవసరమైన వ్యవసాయ సలహాలు కూడా ఇస్తున్నామని తెలిపారు.

## మహిళా సంఘాల అభివృద్ధికి కీలక నిర్ణయం

- గ్రామ సమాఖ్య భవనం, వర్క్ షెడ్ నిర్మాణానికి స్థలం కేటాయింపు



**చింతకాని జులై 02ప్రజాజ్యోతి :** నాగులవంచ గ్రామపంచాయతీలో మహిళా సంఘాల బలోపేతానికి మరో ముందడుగు పడింది. గ్రామంలో ఉన్న మూడు గ్రామ సమాఖ్యలు, 110 స్వయం సహాయక సంఘాలు, సుమారు 1,200 మంది సభ్యులు ఇప్పటివరకు తమ సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేక కార్యాలయం లేదా వేదిక లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో ప్రత్యేక తీర్మానం చేసి, గ్రామ సమాఖ్య సమావేశ భవనం మరియు మహిళల నైపుణ్యాభివృద్ధి కోసం వర్క్ షెడ్ నిర్మాణానికి సరిపడా స్థలాన్ని ఎన్ఎస్పి క్వార్టర్స్ లో కేటాయించారు.ఈ మేరకు గ్రామపంచాయతీ తీర్మాన ప్రతులను చందమామ గ్రామ సమాఖ్య ప్రతినిధులకు అందజేశారు.ఈ వర్క్ షెడ్ లో మహిళలకు టైలరింగ్, యూనిఫాం స్టిచింగ్, బ్యూటీషియన్ శిక్షణ, జ్యూట్ బ్యాగుల తయారీ, పిండి వంటలు, చేతివృత్తులు వంటి ఉపాధి ఆధారిత శిక్షణ కార్యక్రమాలు గ్రామంలోనే నిర్వహించేందుకు అవకాశం కలగనుంది. దీంతో శిక్షణ కోసం ఖమ్మం వరకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మహిళలు నైపుణ్యాలు పెంపొందించుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయగలరని సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.గ్రామ సమాఖ్య భవనం ఏర్పాటుతో 110 సంఘాల 1,200 మంది సభ్యులు సమావేశాలు, శిక్షణలు, అవగాహన కార్యక్రమాలు ఒకే వేదికపై నిర్వహించుకునే సౌకర్యం కలగనుంది.ఈ సందర్భంగా గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు సర్పంచ్ నారగాని రాంబాయికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారగాని రాంబాయి, ఉపసర్పంచ్ అంబటి శరత్,గ్రామ కార్యదర్శి చిరంజీవి, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు బీ జాన్ బీ,సీసీ భాస్కరరావు, గ్రామ సమాఖ్య సభ్యులు,మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై మధిర & సత్తుపల్లి నియోజకవర్గాల ఇన్చార్జిలు నియామకం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ(సర్ ) కార్యక్రమంలో భాగంగా మధిర నియోజకవర్గంలో బూత్ లెవెల్ ఏజెంట్లతో ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ గావించుటకు మధిర నియోజకవర్గ ఇంచార్జిగా మల్లెల అజయ్ కుమార్ ను, అదే విధంగా సత్తుపల్లి నియోజకవర్గానికి సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ సభ్యులు మట్టా రాగమయిదయానంద్ సూచన మేరకు రాయల రామారావును నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పత్రికా ముఖంగా తెలిపారు.

## ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం



**బోనకల్ జూలై 2 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోగల చిన్న బీరవల్లి గ్రామ పంచాయతీ నందు మొదటి విడతగా 12 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇప్పటివరకు 9 ఇందిరమ్మ ఇండ్లు పూర్తిచేసుకుని గృహప్రవేశం చేయడం జరిగింది. సామూహిక గృహ ప్రవేశాల భాగంగా సోమ జానకి కిషోర్ గృహాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్నాటి రామకోటేశ్వరావు రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గత్తం బాలరాజు, గౌరవ అధ్యక్షుడు చంద్ర వెంకట్రావు, కార్యదర్శి భూ శివాజీ, సహాయ కార్యదర్శి బుద్ధ భూపాల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మర్సకట్ల సంజీవరావు, సభ్యులు కోటపర్తి సతీష్, సోమ శాంతయ్య, దిరిపురపు సత్యనారాయణ, లింగాల అంజి, గడ్డం వెంకటేశ్వర్లు, తోటమాల రవి, వార్డ్ మెంబర్స్ గతం పున్నారావు, బాణాల రామారావు కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ధ్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవం



**నేలకొండపల్లి, జూలై 2 ప్రజా జ్యోతి:** మండలం లోని మండ్రాజుపల్లి శ్రీసీతారామచంద్రాస్వామి దేవాలయం లో గురువారం ధ్వజస్థంభం ప్రతిష్ట మహోత్సవం ను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో మహాకుంబాభిషేకం, శాంతి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ను చేశారు. భక్తులు తెల్లవారు జామునుంచే పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంకు హాజరైన రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహాణ కమిటి వీరిని ఘనంగా సన్మానించారు. భద్రయ్య, మాజీ ఎంపీపీ వజ్జా రమ్య. గ్రామ పెద్దలు వజ్జా శ్రీనివాసరావు, తుమ్మా ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ప్లేట్లు,గ్లాసులు పంపిణీ చేసిన సర్పంచ్ పొదిలి మారేశ్వరరావు



**సత్తుపల్లి జూలై02 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కాకర్లపల్లి బోడు కాలనీలో గల,యు.పి.ఎస్ పాఠశాలలో కంచర్ల లక్ష్మయ్య, లక్ష్మీ దేవమ్మ వారి జ్ఞాపకార్థాలతో రూ..6వేల రూపాయల విలువ గల ప్లేట్లు,గ్లాసులు 9వ వార్డ్ అయిన కొప్పుల రమేష్, కాకర్లపల్లి సర్పంచ్ పొదిలి మారేశ్వర్ రావు చేతుల మీదుగా 70 మంది విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దాతలు సహకారం చిన్నారులకి ఎంతో ఉపయోగకరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం పట్ల వారిని సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,కంచర్ల నాగేశ్వరరావు,పరిమి వెంకటేశ్వరరావు,నాగార్జున వెంకటాచారి,టి.ఆర్.ఎస్ నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

# సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి కార్యక్రమం

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడింది,అనంతరం జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాపా మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత బీపి, షుగర్ టెస్ట్ లు నిర్వహించనైనది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి వర్యులు శ్రీ భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ల సహకారంతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రతి గురువారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు స్వయంగా దరఖాస్తు దరఖాస్తులు స్వీకరించానని ప్రజా శ్రేయస్సు కొరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు.అదేవిధంగా జిల్లా లోని ప్రజలు ఈ అవకాశమును వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాపా మురళి కృష్ణ ఆధ్వర్యంలో ఉచిత బీపి షుగర్ టెస్ట్ లు నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు అదే విధంగా రాబోవు రోజులలో పేద ప్రజల సౌకర్యార్థం ఉచిత హెల్త్ క్యాంప్ లు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య,సీనియర్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వరరావు, కమర్తపు మురళి ,రుద్రగాని ఉపేందర్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు తూములూరి లక్ష్మీ నరసింహారావు,కిలారు అనిల్ కుమార్,కల్వకుంట్ల గోపాల్, బచ్చలకూర నాగరాజు,కొట్టే రాజశేఖర్,గొల్లపూడి వీరయ్య, బండి మాధవరావు, దామా స్వరూప,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, ఏలూరి రవికుమార్,జెర్రిపోతుల అంజనీ కుమార్, ఆజ్గర్, ఫరీద్ ఖాద్రి, సుగుణ, ప్రతిభారెడ్డి,లక్ష్మీ,శ్రీలత, శివ నాయక్, బండి నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
- **బీఎల్ఓ లు ఇంటింటికీ వెళ్ళి ప్రతి ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలి**
- **పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీల ప్రతినిధులు భాగస్వాములు కావాలి**
- **వైరా పట్టణం, పల్లిపాడు గ్రామంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్ )ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా,పూర్తి ఖచ్చితత్వంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది కావడంతో ప్రతి వివరాన్ని అత్యంత బాధ్యతతో నమోదు చేయాలని సూచించారు.గురువారం వైరా పట్టణంతో పాటు కొణిజర్ల మండలం పల్లిపాడు గ్రామంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూపర్వైజర్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తున్న తీరు, నింపిన ఫారాలను స్వీకరిస్తున్న విధానం, ఓటర్ల వివరాలను నమోదు చేసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పలు ఇళ్లను సందర్శించిన కలెక్టర్ ఓటర్లతో నేరుగా మాట్లాడి సందేహాలను తెలుసుకుని నివృత్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ప్రతి బీఎల్ఓ తప్పనిసరిగా బీఎల్ఓ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే వివరాలను నమోదు చేయాలని, సమాచార నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన విధివిధానాలను కచ్చితంగా పాటిస్తూ నిష్పాక్షికంగా, పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని తెలిపారు.ప్రతి బీఎల్ఓ రోజువారీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించాలని, అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారాలు పంపిణీ చేసే సమయంలోనే ఓటర్లకు ఎదురయ్యే సందేహాలు, అపోహలను నివృత్తి చేసి, అవసరమైన అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఓటర్లలో ఎలాంటి భయాందోళనలు లేదా అపోహలకు తావులేకుండా చైతన్యం కల్పించడం బీఎల్ఓల ముఖ్య బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్హ ఓటరు తన వివరాలను సక్రమంగా నమోదు చేసి, పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫారాలను తిరిగి అందజేసి ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పారదర్శకమైనఖచ్చితమైన ఓటరు జాబితా రూపకల్పనలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా చురుకుగా భాగస్వాములు కావాలని, ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, వైరా మున్సిపల్ కమిషనర్ రామచందర్ రావు,సూపర్వైజర్లు,బీఎల్ఓలుసంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో మా బిడ్డలు డెలివరీ అయితే టీజీ లో డబ్బులు ఇవ్వరా?

- **రాష్ట్ర లేబర్ కమీషనర్ కు భవన నిర్మాణ కార్మికుల వినతి**



**వేంసూరు,జూలై02 ప్రజాజ్యోతి:** ఖమ్మంజిల్లా సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు,కల్లూరు మండలాలకు చెందిన భవన నిర్మాణ కార్మికులు సీఐటీయూ అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డు దగ్గరలో గల టంగుటూరి అంజయ్య కార్మిక సంక్షేమ భవనం(తెలంగాణ రాష్ట్ర లేబర్ కమిషనర్ కార్యాలయం) లో అదనపు కమిషనర్ ఈ.గంగాధర్,వెంకటరెడ్డి లను కలసి కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై వివరించారు.వివరాల్లోకి వెళితే గత నెల రోజుల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఆసుపత్రులలో డెలివరీ అయిన తెలంగాణా భవన నిర్మాణ కార్మికుల కుమార్తెలకు,భార్యలకు తెలంగాణా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు ఇచ్చే ముప్పయి వేల రూపాయల ఆర్థికసాయంకు మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు ఆన్లైన్ కావడం లేదని,ఏపీ లో డెలివరీ అయితే టీజీ లో డబ్బులు ఇవ్వరా అని ప్రశ్నిస్తు వినతిపత్రాలు ఇచ్చారు.వెంటనే సర్వర్ లో మార్పులు చేసి ఏ రాష్ట్రంలో డెలివరీ లు అయినా ఆన్లైన్ చేసుకునేలా అవకాశం ఇచ్చి పాత పద్ధతిలోకి మార్చి న్యాయం చేయాలని పేర్కొన్నారు.అంతే కాకుండా సి ఎస్ సి హెల్త్ టెస్టుల లీజు రద్దు చేసి కార్మికులకు నేరుగా వైద్య పరీక్షల కోసం ఆర్థిక సాయం అందించాలని,కార్మికుల పిల్లలకు చదువుల కోసం స్కాలర్షిప్పులు ఇవ్వాలని,కార్మికుని స్వంత గృహ నిర్మాణానికి బోర్డ్ నుండి ఐదు లక్షల రూపాయలు వరకు ఇవ్వాలని,55 ఏళ్ళు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు ఆరువేల రూపాయల చొప్పున పెన్షన్ ఇవ్వాలని,కార్మిక సంఘాల నాయకులతో బోర్డు అడ్వైజరీ కమిటి ఏర్పాటు చేయాలని,సహజ మరణానికి ఇచ్చే రెండు లక్షల రూపాయేల ఆర్థిక సాయాన్ని ఐదు లక్షలకు పెంచాలని,ప్రైవేట్ ఇన్సూరెన్స్ సంస్థలకు అవకాశం లేకుండా అన్ని పథకాలను నేరుగా ప్రభుత్వమే బోర్డు ద్వారా అందించాలని,ప్రసూతి,వివాహా సమయంలో ఇచ్చే ముప్పయి వేల సాయాన్ని లక్ష రూపాయలకు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో: వేంసూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ బాజీ,మండల మహిళా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పర్సా సరోజిని, చిన్నమల్లేల గ్రామ నాయకులు పుచ్చకాయల వెంకటేశ్వరరావు,కల్లూరు మండల బాధ్యులు ఇనపనూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు, పంచాయితీల పేరుతో మోసాలు

# బిల్డప్ బాబులతో జర భద్రం!

**ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ అమాయకులకు భారీగా టోకరా. పంచాయతీల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ముఠాలు.ఉన్నోడు, లేనోడు అనే తేడా లేకుండా అందరినీ నిలువునా ముంచుతున్న వైనం.**




సమాజంలో పెరిగిపోతున్న "బిల్డప్ బాబుల" మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు, సామాజిక విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. పెద్ద పెద్ద నాయకులు, ఉన్నతాధికారులతో పరిచయాలు ఉన్నాయంటూ కలరింగ్ ఇచ్చే కొందరు కేటుగాళ్లు అమాయకులను టార్గెట్ చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మబలికి లక్షలాది రూపాయలు వసూలు చేసి చేతులెత్తేస్తున్నారు.మరోవైపు,గ్రామాల్లో,పట్టణాల్లో స్థానిక వివాదాలను పరిష్కరిస్తామంటూ పంచాయతీల పేరుతో రంగంలోకి దిగుతున్నారు. ఈ సెటిల్ మెంట్ల సాకుతో ఇరువర్గాల నుండి పెద్ద మొత్తంలో డబ్బులు గుంజుతూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. వీరి దందాకు చిన్న, పెద్ద అనే తేడా లేదు.ఉన్నోడు, లేనోడు అనే తారతమ్యం అస్సలు లేదు. రెక్కాడితే గాని డొక్కాడని పేదల నుండి సైతం అప్పులు చేయించి మరీ డబ్బులు లాక్కుంటున్నారు.పైకి మేధావుల్లా,పరోపకారుల్లా నటిస్తూ లోపల మాత్రం నిలువునా ముంచేసే ఇలాంటి బిల్డప్ బాబుల మాటలను నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి. ఉద్యోగాల కోసం అధికారిక నోటిఫికేషన్లను మాత్రమే నమ్మాలని, దళారులకు రూపాయి కూడా ఇవ్వవద్దని స్పష్టం చేస్తున్నారు. ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే వెంటనే స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని, బాధితులు ధైర్యంగా ముందుకు రావాలని అధికారులు కోరుతున్నారు. మీ జాగ్రత్తే మీ కుటుంబానికి రక్షణ అని గుర్తుపెట్టుకోవాలి.కలరింగ్ చూసి మోసపోకండి.మోసగాళ్ల సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించండి.

చేతులు కాలేక ఆకులు ఆకులు పట్టుకోమాకండి మీ జీవితం మీ చేతిలోనే ఉంటుంది. మీకు ఎలాంటి అనుమానం వచ్చినా పోలీసులను ఆశ్రయించండి.

# పెండింగ్ డీఏలు బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- **పిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్ రావు**



**చింతకాని జులై 02 ప్రజాజ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలు,పెన్షనర్ల బకాయిలు, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు కట్టా శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పి ఆర్ టి యు చింతకాని మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఇటీవల ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి పి ఆర్ సి, పెండింగ్ డీఏలు, పెన్షనర్ల బకాయిలు, పెండింగ్ బిల్లుల విడుదలపై స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటి వరకు ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంవిచారకరమన్నారు.ఉద్యోగ,ఉపాధ్యాయ వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా తక్షణమే పి ఆర్ సి ప్రకటించి, పెండింగ్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని కోరారు. అలాగే సిపిఎస్ రద్దు విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులందరికీ ఉపయోగపడే విధంగా హెల్త్ కార్డుల మార్గదర్శకాలను త్వరగా విడుదల చేసి, సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో త్వరలోనే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. అంతకు ముందు మండలంలోని జడ్పీహెచ్ఎస్ పందిళ్లపల్లి, జడ్పీహెచ్ఎస్ నామవరం, జడ్పీహెచ్ఎస్ తిమ్మినేని పాలెం, జడ్పీహెచ్ఎస్ చిన్నమండవ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల నాగులవంచ, జడ్పీహెచ్ఎస్ నేరడ తదితర పాఠశాలల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల శాఖ అధ్యక్షుడు ఎన్.విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి బి.ప్రభాకర్ రెడ్డి తెలిపారు.బడిబాట కార్యక్రమం, జనాభా లెక్కల (సెన్సస్) విధులను విజయవంతంగా పూర్తి చేసిన ఉపాధ్యాయులను కట్టా శేఖర్ రావు అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు విజయ్ అమృత్ కుమార్,మండల అధ్యక్షుడు ఎన్.విజయభాస్కర్, ప్రధాన కార్యదర్శి బి.ప్రభాకర్ రెడ్డి, జిల్లా బాధ్యులు టి.సుదర్శనం, మండల బాధ్యులు చంద్రరావు, సత్యనారాయణరెడ్డి,కృష్ణారావు, నాగేశ్వరరావు, సురేష్, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ కోసం స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూలై02(ప్రజా జ్యోతి)** పట్టణ శివారులోని గల డబల్ బెడ్ రూమ్ ఇండ్లు సౌకర్యాలు లేక,అనేక ఇబ్బందులు పడుతూ సత్తుపల్లి శాసన సభ్యురాలు దృష్టికి బాధితులు సమస్యను తీసుకొచ్చారు. వారి సమస్యలు విన్న ఎమ్మెల్యే గురువారం డబుల్ బెడ్ రూమ్ ఏరియా కి వెళ్లి రూ.. 45 లక్షల రూపాయలతో డ్రైనేజీ శాంక్షన్ చేపించి, స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులు వాడుకున్న నీరు ఎటు వెళ్లలేక దీనస్థితిలో ఉన్నారని, వర్షాకాల రీత్యా వచ్చే వరద నీరు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను చుట్టి వేస్తుందని, అనేక తీవ్ర ఇబ్బందులు పడతారని, వెంటనే డ్రైనేజీ కొరకు సాంక్షన్ ఆర్డర్ ఇప్పించానని,అదేవిధంగా స్థలాన్ని పరిశీలించి పనులు త్వరలో ప్రారంభించి, త్వరితగతిన పూర్తి చేసి వారికి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాలనీవాసులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు

**దంపతులకు నూతన వస్త్రాలు అందజేత**



**చింతకాని జులై 02ప్రజాజ్యోతి :** మండలంలోని వందనం గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు అమర్లపూడి ప్రేమరాణి–సుందర్‌రావు నూతనంగా నిర్మించుకున్న ఇంటిని గ్రామ సర్పంచ్ ఆవుల నాగేశ్వరావు దంపతులు ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేయించిన అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, నూతన గృహంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు సర్పంచ్ దంపతులకు నూతన వస్త్రాలను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా సొంత ఇంటి కల సాకారమవడం ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సర్పంచ్ దంపతులు గృహ యజమానులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్,వందనం గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు పొన్నం శంకరరావు,ఉపాధ్యక్షుడు ఎస్కే మోయిన్, అమర్లపూడి నాగేశ్వరావు,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూలై 02 (ప్రజా జ్యోతి)** మున్సి పల్ పరిధి లోని 7వ వార్డు,రాజీవ్ కాలనీ లో ఎన్నో సంవత్సరాల నుంచి అక్కడ నివసిస్తున్న వారికి రేషన్ సదుపాయం లేక దూర ప్రాంతాల నుంచి తమకు రావలసిన రేషన్ ఏర్పాటు చేసుకునేవారు. సుమారుగా 700 కుటుంబాలు ఉండే రాజీవ్ కాలనీకి రేషన్ షాపు ఏర్పాటు చేపించి, గురువారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అనుకూలమైన విధంగా సర్వీస్ అందించడమే ప్రజా నాయకుల లక్ష్యం అని అన్నారు. ప్రజలకి ఇబ్బంది లేకుండా చూడాలని, అందరికీ అనుకూలంగా రేషన్ షాప్ ఏర్పాటు చేయటం పట్ల పలువురు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ నాయకులు,7వ వార్డు కౌన్సిలర్ నసీమా షరీఫ్,రామారావు, హకీం, గాదె చెన్నారావు, అబ్దుల్లా, సురేష్,రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

## వేముల కుటుంబాన్ని పరామర్శించిన కూసంపూడి



**సత్తుపల్లి జూలై02(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ 14వ వార్డు చెందిన వేముల మారేష్ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందినారు. ఆయన దశదిన కర్మ గురువారం కావడంతో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ హాజరై, ఆయన చిత్రపటానికి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మాజీ కౌన్సిలర్ గుండ్ర రఘు, అద్దంకి అనిల్, గుంజి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.